## బ్రిక్స్ 2018 సదస్సు

10వ బ్రిక్స్ సదస్సు (2018) దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో 2018 జులై 25-27 వరకు జరిగింది.

**2018 బ్రిక్స్ సదస్సు థీమ్:**

- ❖ 'బ్రిక్స్ ఇన్ ఆఫ్రికా: కొలాబరేషన్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అండ్ షేర్డ్ ప్రాస్పెరిటి ఇన్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్. (ఆఫ్రికాలో బ్రిక్స్: నాలుగో పారిశ్రామిక విప్లవంలో సమ్మిళిత వృద్ధి మరియు భాగస్వామ్య శ్రేయస్సు కోసం సహకారం)

**2018 బ్రిక్స్ సదస్సు-ముఖ్యాంశాలు:**

- ❖ ఈ సదస్సుకు బ్రిక్స్ దేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా అధినేతలు హాజరయ్యారు.
- ❖ 2013 సదస్సు తర్వాత దక్షిణాఫ్రికాలో ఈ సదస్సు జరగటం ఇది రెండోసారి.
- ❖ అంతర్జాతీయ ప్రాంతీయ ప్రాముఖ్యత గల అంశాలపై చర్చించిన నేతలు, 'జోహన్స్‌బర్గ్ డిక్లరేషన్'ను ఆమోదించారు.

**బ్రిక్స్ నేపథ్యం:**

- ❖ బ్రిక్స్ అనే పదాన్ని మొదటగా 'జిమ్ ఓ నీల్' అనే ఆర్థికవేత్త 2001లో బిల్డింగ్ బెటర్ గ్లోబల్ ఎకనామిక్ బ్రిక్స్' అనే పత్రంలో ఉపయోగించాడు.
- ❖ 2009లో 'బ్రిక్' (బిఆర్ఐసి) దేశాల నేతలు తొలిసారి ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా బేటీ అయ్యారు.
- ❖ 2010లో 'బ్రిక్' అధికారికంగా ఏర్పాటైంది.
- ❖ దక్షిణాఫ్రికా 2010 డిసెంబర్ 24న బ్రిక్‌లోకి చేరడంతో బ్రిక్ అనేది 'బ్రిక్స్'గా మారింది.
- ❖ బ్రిక్స్ కూటమి ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం, ప్రపంచ జీడీపీలో 25 శాతం వాటా కలిగి ఉంది.

**బ్రిక్స్ సమావేశాలు:**

1. యొకటెరిన్ బర్గ్ (రష్యా)-2009
2. బ్రసీలియా (బ్రెజిల్)-2010
3. సాన్య (చైనా)- 2011
4. న్యూఢిల్లీ (భారత్) - 2012
5. దర్బన్ (దక్షిణాఫ్రికా) - 2013
6. ఫోర్టాలెజా (బ్రెజిల్) - 2014
7. ఉఫా (రష్యా) - 2015
8. గోవా-బెనలిమ్ (భారత్) - 2016
9. జియామెన్ (చైనా) - 2017
10. జోహన్స్‌బర్గ్ (దక్షిణాఫ్రికా)-2018

**బ్రిక్స్ కోపరేషన్ కోసం దక్షిణాఫ్రికా ప్రతిపాదించిన నూతన అంశాలు:**

1. శాంతి సుస్థిరత కోసం వర్కింగ్ గ్రూప్ స్థాపన
2. బ్రిక్స్ వ్యాక్సిన్ ఇన్నోవేషన్ - అభివృద్ధి భాగస్వాముల సమన్వయంతో వ్యాక్సిన్ రీసర్చ్ సెంటర్ ఏర్పాటు
3. బ్రిక్స్ జెండర్ అండ్ వుమెన్స్ ఫోరమ్ స్థాపన
4. బ్రిక్స్ టూరిజం ట్రాక్ ఆఫ్ కోపరేషన్ స్థాపన

**బ్రిక్స్:**

- ❖ బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా దేశాల సంక్షిప్తరూపమే బ్రిక్స్.
- ❖ రాజకీయ, సామాజిక ఆర్థిక సహకారం వంటి అంశాలపై చర్చించేందుకు ప్రతీఏటా బ్రిక్స్ దేశాధినేతలు సమావేశమవుతారు.
- ❖ 'బ్రిక్స్'లోని అక్షరమాల ఆధారంగా ప్రతిఏటా ఒక దేశం చొప్పున బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తారు.
- ❖ తొలి బ్రిక్స్ దస్సు 2009 జూన్‌లో రష్యాలోని యొకటేరిన్‌బర్గ్‌లో జరిగింది.
- ❖ 9వ సదస్సు చైనాలోని జియామెన్‌లో జరిగింది. 9వ సదస్సు థీమ్: బ్రిక్స్: స్ట్రాంగర్ పార్టనర్‌షిప్ ఫర్ ఎ బ్రైటర్ ఫ్యూచర్. జియామెన్ డిక్లరేషన్ ప్రకటించారు.
- ❖ తొలుత బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనాలతో ఏర్పడి ఈ కూటమిలో 2010లో దక్షిణాఫ్రికా చేరింది.

# పథకాలు

## ఇన్నోవేట్ ఇండియా ప్లాట్‌ఫామ్

అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ మైగవ్ (భారత ప్రభుత్వ పౌర కేంద్ర వేదిక) కలిసి 'ఇన్నోవేట్ ఇండియా ప్లాట్‌ఫామ్'ను 2018 జులై 26న ప్రారంభించాయి.

- ❖ లక్ష్యం: దేశవ్యాప్తంగా వస్తున్న ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు ఇది ఒక ఉమ్మడి పాయింట్‌గా సేవలందిస్తుంది.
- ❖ విధులు: జాతీయ స్థాయిలో ప్రాథమిక దశ నుండి లోతైన సాంకేతిక ఆవిష్కర్తలకు నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తుంది.

**ఇతరాంశాలు:**

- ❖ ఇది భారతీయులందరికీ సేవలందిస్తుంది.
- ❖ ఇన్నోవేట్ ఇండియా ప్లాట్‌ఫామ్‌పై గల ఆవిష్కరణలను ప్రజలు చూడవచ్చు. కామెంట్, షేర్, రేటింగ్ ఇవ్వవచ్చు.

# ముఖ్యమైన తేదీలు

## జులై 26, కార్గిల్ విజయ్ దివస్

1999 జులై 26న భారత సైన్యం 'కార్గిల్ మిషన్' విజయవంతమైంది అని ప్రకటించింది. అప్పటినుండి జులై 26ను కార్గిల్

విజయ్‌దివస్‌ను ప్రతీఏటా నిర్వహించాలని నిర్ణయించారు.

**ఆపరేషన్ విజయ్:**

❖ కార్గిల్ సెక్టార్‌లోకి చొచ్చుకొచ్చిన పాకిస్థాన్ సైనికులను కాశ్మీరి మిలిటెంట్లను తరిమేసేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను చేపట్టింది.

**సేఫ్ట్ సాగర్:**

❖ కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం చేపట్టిన ఆపరేషన్. తొలిసారి 32వేల మీటర్ల ఎత్తులో వైమానిక బలగాన్ని వినియోగించారు.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## ఎన్‌సిటిఇ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

2018 జులై 23న నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (సవరణ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

❖ ఎన్‌సిటిఇ అనుమతి/ఆమోదం లేకుండానే ఉపాధ్యాయ విద్యా కోర్సులను చేపట్టేందుకు కేంద్ర/రాష్ట్ర విద్యాసంస్థలకు తగిన గుర్తింపువచ్చేందుకు ఈ బిల్లును రూపొందించారు.

**బిల్లు ముఖ్యాంశాలు:**

❖ బిఈడి, డిఈడి, వంటి ఉపాధ్యాయ విద్యా కోర్సులను నిర్వహించే అన్ని విద్యాసంస్థలు ఎన్‌సిటిఇ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం ఎన్‌సిటిఇ నుండి గుర్తింపు పొందాలి.

❖ ఈ విద్యాసంస్థలలో చదువును విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని ఏకకాలిక చర్యగా దీనిని రూపొందించారు.

**ఎన్‌సిటిఇ - నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్:**

❖ కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధ సంస్థగా ఎన్‌సిటిఇ చట్టం 1993ద్వారా 1995లో భారత విద్యా వ్యవస్థ విధానాలను ప్రక్రియలను ప్రమాణాలను అధికారికంగా పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేశారు.

❖ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ విద్యా వ్యవస్థ అభివృద్ధిని సమన్వయ పరుస్తుంది.

# పథకాలు

## సుకన్య సమృద్ధియోజన ప్రీమియం తగ్గింపు

సుకన్య సమృద్ధి ఖాతా నిబంధనలు 2016ను సవరించడం ద్వారా సుకన్య సమృద్ధి యోజన కింద వార్షిక ప్రీమియం చెల్లింపును రూ.1000 నుండి రూ.250 కి కేంద్ర ప్రభుత్వం తగ్గించింది.

❖ ఈ పథకాన్ని మరింత మందికి లబ్ధి చేకూర్చేలా ఈ నిర్ణయం దోహద పడనుంది.

**సుకన్య సమృద్ధి యోజన:**

❖ బేటీ బచావో, బేటీ పఢావో / ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ చిన్న మొత్తాల పొదుపు పథకం సుకన్య సస్రుద్ధి యోజనను ప్రారంభించారు.

❖ దీనిని 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్‌లో ప్రారంభించారు.

**పథకం ముఖ్యాంశాలు:**

❖ భారతదేశంలోని పోస్టాఫీసుల్లోనైనా లేదా వాణిజ్య బ్యాంకుల ఏ శాఖలోనైనా ఖాతాలు తెరవవచ్చు.

❖ తొలుత వడ్డీరేటు 9.1 శాతంగా ప్రకటించి 2015 మార్చిలో 9.2 శాతానికి పెంచారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో వడ్డీరేటును సమీక్షించి, 8.6 శాతానికి నిర్ధేశించారు.

❖ పుట్టినరోజునుండి 10 సంవత్సరాల వయస్సులోపు ఏ సమయంలోనైనా బాలిక పేరుమీద ఖాతా తెరపవచ్చు. ఒక బాలిక పేరు మీద ఒక ఖాతా మాత్రమే అనుమతించబడుతుంది.

❖ ఖాతా తెరిచిన రోజు నుండి ఆ బాలికకు 21 సంవత్సరాలు వచ్చేవరకు లేదా 18 సం॥లు దాటిన బాలికలకు వివాహమయ్యే వరకు ఖాతా కొనసాగించవచ్చు.

# కమిటీలు

## షేకత్కర్ కమిటీ

లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) డిబి షేకత్కర్ నేతృత్వంలో కమిటీ సిఫార్సుల ఆధారంగా భారతసైన్యంలో సంస్కరణలు అమలుపై భారత ప్రభుత్వం ఇటీవల సమీక్ష నిర్వహించింది.

❖ సైనిక బలగాల పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలను గూర్చి సూచించింది.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (సవరణ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం

చెల్లని చెక్కులు ఇచ్చి తప్పించుకు తిరిగేవారిని అరికట్టేందుకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ 2017 బిల్లును 2018 జులై 23న పార్లమెంటు ఆమోదించింది.

❖ దీంతో చెల్లని చెక్కులకు సంబంధించిన కేసుల పరిష్కారం వేగవంతం కానుంది.

**బిల్లు ముఖ్యాంశాలు:**

❖ ఈ కొత్త చట్టం ప్రకారం విచారణ జరుగుతున్న సమయంలో ఫిర్యాదు దారుడికి చెక్కు జారీ చేసిన వ్యక్తి మధ్యంతర పరిహారంగా కొంత సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

❖ చెక్కువిలువతో 20 శాతం సొమ్ము వరకు మధ్యంతర పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. చెక్కు జారీ చేసిన వ్యక్తి అప్పీలుకు వెళ్ళిన సమయంలో కూడా ఈ విధంగా చెల్లించాల్సి ఉంటుంది.

❖ ఈ బిల్లు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ 1881కు సవరణలు చేయనుంది.

❖ ఈ చట్టం 1881 ప్రామిసరీ నోట్లు, బిల్స్ ఆఫ్ ఎక్సేంజ్ చెక్కులను నిర్వచిస్తుంది బౌన్సింగ్ చెక్కులకు సంబంధించిన ప్రత్యేక జరిమానాలను పేర్కొంటుంది.

# భారత్-ప్రపంచం

### ఇన్వెస్ట్ ఇండియా - బిజినెస్ ఫ్రాన్స్ మధ్య అవగాహనా ఒప్పందం

భారత్-ఫ్రాన్స్‌లలో స్టార్టప్‌ల మధ్య సహకారాన్ని పెట్టుబడి సౌకర్యాలను ప్రోత్సహించేందుకు గాను ఇన్వెస్ట్ ఇండియా-బిజినెస్ ఫ్రాన్స్‌ల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.

**ఒప్పంద వివరాలు:**

- సంస్థాగత విజ్ఞానాన్ని బలోపేతం చేసేందుకు ఉమ్మడి కార్యకలాపాలు చేపట్టడం అనుభవాలు నైపుణ్యాల పరస్పర మార్పిడి ద్వారా వ్యాపారాన్ని, స్టార్టప్ వ్యవస్థ సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఇన్వెస్ట్ ఇండియా, బిజినెస్ ఫ్రాన్స్ సమన్వయంగా కృషిచేస్తాయి.
- సంస్థలకు పెట్టుబడి సమాచారాన్ని అందించడం ద్వారా ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల సదుపాయాన్ని కల్పిస్తారు.

**ఇన్వెస్ట్ ఇండియా:**

- ఇన్వెస్ట్ ఇండియా అనేది భారతదేశపు "నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఫెసిలిటేషన్ ఏజెన్సీ" ఇది భారతదేశంలో పెట్టుబడిదారులకోసం మొదటి కేంద్రంగా పనిచేస్తుంది.
- డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ కింద లాభాపేక్ష రహిత వెంచర్‌గా దీనిని ఏర్పాటు చేశారు.

# జాతీయాంశాలు

### హైడ్రోకార్బన్ల నిర్వచనాన్ని సవరించిన ప్రభుత్వం

కోల్‌బెడ్ మీథేన్, షేల్‌గ్యాస్ వంటి ఇతర హైడ్రోకార్బన్లను పెట్రోలియం పరిధిలోకి తెచ్చేందుకు గాను పెట్రోలియం - నేచురల్ గ్యాస్ మంత్రిత్వశాఖ పెట్రోలియం నిర్వచనాన్ని సరళించింది.

- దీనికి సంబంధించి పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ (సవరణ) నిబంధనలు 2018 సవరించబడింది.

**కొత్త నిర్వచనం:**

- సహజవాయు రూపంలో, ఒక ద్రవ జిగట లేదా ఘన రూపంలో లేదా వాటి మిశ్రమంతో కూడిన పదార్థాలు సహజంగా హైడ్రోకార్బన్స్ పెట్రోలియం పరిధిలోకి వస్తున్నాయి.
- పెట్రోలియం లేదా బొగ్గు లేదా షేల్‌తో సంబంధమున్న బొగ్గు, ఇగ్నైట్, హీలియం దీని పరిధిలో లేవు.

# ముఖ్యమైన తేదీలు

### 2018 ఆగష్టు1-ఎర్త్ ఓవర్‌షూట్ డే

2018 ఎర్త్ ఓవర్ షూట్ డేని ఆగస్టు 1న నిర్వహించారు. 1970ల్లో ఎకలాజికల్ ఓవర్ షూట్ డే ప్రారంభమైనప్పటి నుంచి ముందస్తు తేదీల్లో నిర్వహించడం ఇదే తొలిసారి.

- గతేడాది ఓవర్‌షూట్ డే కన్నా ఈ ఏడాది రెండు రోజుల ముందు దీనిని నిర్వహించారు.

**ఎర్త్ ఓవర్‌షూట్ డే:**

- ఒక ఏడాది కాలంలో భూమి ఇవ్వగలిగే వనరులపై మానవుని వార్షిక డిమాండ్ పెరుగుదల తేదీ.
- దీనిని గ్లోబల్ ఫుట్‌ప్రింట్ నెట్వర్క్ వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యుడబ్ల్యుఎఫ్) గణిస్తాయి.

**సహజ వనరులపై పెరుగుతున్న భారం:**

- ప్రస్తుతం మానవాళి 170 శాతం వనరులను వినియోగించు కుంటోంది. అంటే 1.7 రెట్ల భూమిని వినియోగిస్తున్నాం. 21వ శతాబ్ది అంతానికి రెండు భూగోళాలకు సమానమైన వనరులను వినియోగించుకునే దశలో ఉన్నాం.
- 1963 భూమి మొత్తం జీవ సామర్థ్యాన్ని 78 శాతం వినియోగించుకున్నాం. 1970 దశకం నుండి భూమి ఉత్పత్తి చేస్తున్న దానికంటే ఎక్కువ వనరులను వినియోగించుకోవడం మొదలుపెట్టాం.
- ఇది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ (డిఐపిపి) వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ (35 శాతం ఈక్విటీ) ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఐసిసిఐ) (51 శాతం ఈక్విటీ) రాష్ట్ర ప్రభుత్వాలు (ఒక్కోదానికి 0.5 శాతం. ఈక్విటీ)లతో కూడిన జాయింట్ వెంచర్.

# పర్యావరణం

### గ్రీన్ మహానది మిషన్

ఒడిశా ప్రభుత్వం 'గ్రీన్ మహానదీ మిషన్'ను ప్రారంభించింది.

- ఈ మిషన్ క్రింద మహానదికి చెందిన రెండు ఉపనదుల వెంబడి 2 కోట్ల మొక్కలను నాటుతారు.

**మహానది:**

- భారత పీఠభూమిలో ప్రవహించే పెద్ద నదుల్లో మహానది ఒకటి. బంగాళాఖాతంలో కలుస్తుంది.
- 857 కి.మీ. పొడవైన ఈ నది మధ్యప్రదేశ్‌లోని రాయ్‌పూర్ జిల్లాలో పుట్టి సముద్రంలో కలిసేముందు ఒడిశా రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది.
- సాత్పూరా పర్వతశ్రేణుల్లో ఉద్భవించి బంగాళాఖాతంలో కలుస్తుంది.
- ప్రధాన ఉపనదులు- సియోనాథ్, జొంక్, హాస్డో, మండ్, ఇబ్, ఒంగ్, తేల్ మొదలగునవి.